క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ, పడకల్‌లతో పాటు వివిధ గ్రామాల్లోని లబ్ధిదారులకు ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణీ చేశారు. నాయకులు ఉత్కం శ్రీనివాస్‌గౌడ్, కనక రవికుమార్, తాజొద్దీన్, కుడాల వినోద్, నల్ల గంగారెడ్డి, గంగాధర్, రాజేష్‌గౌడ్, విఠల్, అరుణ్, రాజేందర్, రవిగౌడ్, గంగారెడ్డి పాల్గొన్నారు.

నిందితుడిని శిక్షించాలి

నిజామాబాద్‌నాగారం: కోల్‌కత్తలో వైద్య విద్యార్థిపై లైంగిక దాడి చేసి, హతమార్చిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ కేశవులు డిమాండ్ చేశారు. ఈ మేర కు ఆయన 'ఎక్స్' వేదికగా పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీని కోరారు.

అంధ ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలి



నిజామాబాద్‌రూరల్: బదిలీలలో అంధ ఉద్యోగులు కోరుకుంటే తప్ప బదిలీ చేయరాదని శాఖపరమైన పరీక్షల నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. నగరంలో ఆదివారం విజ్వల్లి ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇటీవల హైదరాబాద్‌లో అంధ బాలికపై జరిగిన అత్యాచార ఘటనను ఖండిస్తున్నమన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లపై ఐఏఎస్ అధికారిని స్మిత సబర్వాల్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ తీర్మానాన్ని ఆమోదించామన్నారు. జిల్లా అధ్యక్షుడు సాగర్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, సహాధ్యక్షులు శివకుమార్, సలహాదారు ఆరోగ్యరాజ్, రజని, దత్తాత్రి, రాజేశ్వర్, రేఖ మోహన్, చిన్నయ్య నర్సయ్య, లక్ష్మణ్, పాహిమా పాల్గొన్నారు.

చారిత్రక కట్టడాలను రక్షించాలి



సుభాష్‌నగర్: వేల సంవత్సరాల చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలిచే జిల్లాలోని చారిత్రక కట్టడాలు, చరిత్ర విశేషాలను తెలిపే మ్యూజియంను పరిరక్షించాలని ఇతిహాస సంకలన సమితి జిల్లా అధ్యక్షుడు కలువకోట నరేష్ కుమార్ కోరారు. నగరంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలు అంశాలపై తీర్మానాలు ఆమోదించారు. అనంతరం నరేష్‌కుమార్ మాట్లాడుతూ.. కనీస నిర్వహణ లేక చారిత్రక కట్టడాలు శిథిలమైపోతున్నాయని, చరిత్రకు సాక్ష్యంగా నిలిచే మ్యూజియానికి తాళం వేసి ఉంచడం విచారకరమని ఆందోళన వ్యక్తంచేశారు. సంరక్షణ చర్యలు చేపట్టే విధంగా ప్రభుత్వం, అధికారులకు విన్నవించాలని తీర్మానించినట్లు తెలిపారు. అలాగే త్వరలోనే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, చరిత్ర అధ్యాపకులకు జాతీయస్థాయి సెమినార్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘ ప్రతినిధులు చందుపట్ల ఆంజనేయులు, మోహన్‌దాస్, శైలి బెల్లాల్, ఆనంద్, భూపతి, మల్లయ్య, రాధ, ప్రవీణ్‌కుమార్, నవీన్ పాల్గొన్నారు.

ఎస్జీటీయూను బలోపేతం చేయాలి



ఆర్మూర్‌టౌన్: మండలాల్లో ఎస్జీటీయూను బలోపేతం చేయాలని సంఘ నాయకులు అన్నారు. పట్టణంలోని టీఎన్జీవోఎస్ కార్యాలయంలో ఆదివారం ఆర్మూర్, ఉమ్మడి బాల్కొండ, జక్రాన్‌పల్లి, వేల్పూర్, భీంగల్, మోర్తాడ్, కమ్మరిపల్లి మండలాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలు అంశాలపై చర్చించారు. నాయకులు వెంకటరమణ, మోహన్, మధు, పొలాస రాములు, శ్రీనివాస్, ప్రభాకర్, రఘు, ప్రసాద్, దినేష్ రోజా, శిరీష, కృపాణి పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ పునరుద్ధరణ

రుద్రూర్: మండలంలోని పోతంగల్ శివారులో ఆదివారం రెవెన్యూ అధికారులు చెక్‌పోస్ట్‌ను పునరుద్ధరించారు. మంజీరా నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేయకుండా నియంత్రించేందుకు చెక్‌పోస్ట్ వద్ద రెవెన్యూ, పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు.

కుక్కల బెడద తీరేదెప్పుడో?

- ముబారక్ నగర్‌లో స్వైరవిహారం
- ఇబ్బందుల్లో స్థానికులు



ముబారక్‌నగర్‌లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ముబారక్‌నగర్‌లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. గుంపుగుంపులుగా రోడ్లపై సంచరించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలుచోట్ల కుక్కల దాడులు కలకలం రేపుతున్న నేపథ్యంలో బయటకు రావాలంటనే కాలనీవాసులు జంకుతున్నారు.

ఒంటరిగా వెళ్లేవారిపై దాడులు..

ముబారక్‌నగర్ ప్రాంతంలోని పెద్దమ్మతల్లి టెంపుల్ రోడ్డు, ఆర్టీసీ కాలనీ, వీవీనగర్‌కాలనీ, జనప్రియనగర్ కాలనీ, లక్ష్మీప్రియనగర్ ప్రాంతాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. సుమారు 20నుంచి 30కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. ఒంటరిగా వెళ్లేవారిపై దాడులు చేస్తున్నాయి. రాత్రివేళల్లో అయితే బయటకు వెళ్లాలంటేనే స్థానికులు భయపడుతున్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల కోసం రోడ్లపైనే పడికాపులు కాస్తున్నారు. ఇటీవల లక్ష్మీప్రియనగర్‌లో ట్యూషన్‌కు వెళ్లిన విద్యార్థిపై కుక్కలు దాడిచేశాయి. ఇదే కాలనీలో దుకాణానికి వెళ్లిన ఓ బాలుడిపై కుక్క దాడిచేసింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో కుక్కలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

కుక్కలను నియంత్రించాలి..

ముబారక్‌నగర్‌లో కుక్కలను నియంత్రించాలి. గుంపులుగుంపులుగా సంచరిస్తు ప్రజలపై దాడులు చేస్తున్నాయి. ఒంటరిగా బయటకు వెళ్లాలంటే భయంగా ఉంది. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలి.

–రమేష్, స్థానికుడు

మనమంతా భరతమాతకు రక్షగా ఉండాలి



ఎమ్మెల్యే ధన్‌పాల్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

సుభాష్‌నగర్: సోదరసోదరీమణులు ఒకరికి ఒకరు రక్షగా ఉంటూ, మనమంతా భరతమాతకు రక్షగా ఉండాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. నగరంలోని 7వ డివిజన్ శాంతిభవన్‌లో ఆదివారం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సోదరభావానికి ప్రతీకగా భారతదేశం అంతా జరుపుకునే పండుగ రాఖీ అని అన్నారు. చిన్ననాటి నుంచే పిల్లల్లో సోదరభావాన్ని, దేశభక్తిని నింపే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఓం శాంతి భవన్ సభ్యులు బీకే వనజ, బీకే సుజాత, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ సుక్క మధు, నాయకులు ఇప్పకాయల కిషోర్, మఠం పవన్, కిరణ్, దీపక్, బాబీసింగ్, శేఖర్,నాయకులు పాల్గొన్నారు.

మాలమహానాడు ధర్నా



నిజామాబాద్‌నాగారం: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో ఆదివారం మాల మహామహానాడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్‌కుమార్, నగర అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు బంగారు సాయిలు పాల్గొన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్ రూరల్: జిల్లాలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మండల విద్యావనరుల కేంద్ర మెసెంజర్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు ఆదివారం వారు నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాయకులు మా ట్లాడుతూ.. సుమారు 22 సంవత్సరాలుగా కాంట్రా క్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న తమకు పేస్కేల్ అమలుచేస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు మహ్మద్ ఆప్సర్, శ్రీనివాసరావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగ



కులాస్‌పూర్ తండాలో గోధుమబుట్టలతో గిరిజనులు



నగరంలో గుర్రంపై యువకుడి విన్యాసం

నిజామాబాద్ రూరల్: నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో ఆదివారం జిల్లా బంజారా కమిటీ ఆధ్వర్యంలో తీజ్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని వివిధ మండలాల్లోని గిరిజనులు, యువతులు పాల్గొన్నారు. యువతులు గోధుమలను బుట్టలో పోసి తొమ్మిది రోజులపాటు దగ్గరలోని సేవాలాల్, జగదాంబ మాత ఆలయాల్లో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాటిని ఊరేగింపుగా జిల్లా కేంద్రానికి తీసుకొని వచ్చారు. ఊరేగింపులో పలువురు నృత్యాలు చేశారు. మరికొందరు గుర్రంపై సవారిచేసి విన్యాసాలు చేశారు. అనంతరం డిచ్‌పల్లి నాగ్‌పూర్‌గేట్ వద్ద గల కుంటలో నిమజ్జనం చేశారు. మాజీ కార్పొరేటర్ చాంగుబాయి, డా.సులోచన, చంద్రకళ, హరికృష్ణ, మోతిలాల్, బిలోజి నాయక్, బలరాంనాయక్, ప్రియా, శంకర్‌నాయక్, గణేష్‌రాథోడ్ ఉన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ చాంద్‌మియాబాగ్ తండాలో ఆదివారం గిరిజనులు తీజ్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా గోధుమ బుట్టలను పెళ్లికానీ యువతులు నెత్తిన పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు. చెరువు వద్దకు వెళ్లి నిమజ్జనం చేశారు. మాజీ సర్పంచ్ కిషన్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, తండా పెద్దలు రవీందర్‌నాయక్,మోతిసింగ్,రాజేందర్, శ్రీదాస్,రెడ్డి,మహేష్,సురేష్,శంకర్,జీవన్,శివ పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని కులాస్‌పూర్‌తండాలో తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెళ్లికాని యువతులు గోధుమ బుట్టలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోధుమ బుట్టలతో ఊరేగింపు వెళ్లి, చెరువులో నిమజ్జనం చేశారు. గ్రామ పెద్దలు శీను నాయక్, బలరాం నాయక్, బిలియా నాయక్, రావు సింగ్ నాయక్, మాజీ ఎంపీపీ లతా కన్నీరాం, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ బాలు నాయక్ పాల్గొన్నారు.



నగరంలో తీజ్ బుట్టలతో గిరిజనులు



నృత్యాలు చేస్తున్న బంజారాలు



చాంద్‌మియాబాగ్ తండాలో..

నిలిచిన నిర్మాణం.. రాకపోకలకు ఆటంకం



కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డు



చెక్‌డ్యాం పైనుంచి వెళుతున్న వాహనదారులు

- గడ్కోల్ వద్ద కప్పలవాగుపై బ్రిడ్జి పనులు చేపట్టిన అధికారులు
- వాగు పొంగడంతో నిలిచిన పనులు
- కొట్టుకుపోయిన అప్రోచ్‌రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

సిరికొండ: మండలంలోని గడ్కోల్ వద్ద కప్పలవాగుపై చేపట్టిన నూతన వంతెన పనులు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డు వాగు ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో స్థానిక రైతులు, వాహనదారులు సుమారు 15కి.మీ చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. పనులు సకాలంలో పూర్తికాకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రూ.12కోట్ల నిధులు..

గడ్కోల్ వద్ద కప్పలవాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 12 కోట్ల నిధులను గతంలోనే మంజూరు చేసింది. ఆ నిధులతో కొన్ని నెలల కిందట శిథిలావస్థకు చేరిన పాత వంతెన స్థానంలో నూతన వంతెన పనులు చేపట్టారు. ఇటీవల వర్షాలకు కప్పలవాగు పొంగడంతో పనులు నిలిచిపోయాయి. తాత్కాలికంగా వేసిన అప్రోచ్‌రోడ్డు కొట్టుకుపోయింది. గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి చెందిన రైతులు అటువైపున్న తమ పొలాల వద్దకు వెళ్లడానికి ఒంటిప్పతండా, గడ్డమీదితండా, మెట్టుమద్రి తండా, ముషీర్‌నగర్ గ్రామాల మీదుగా సుమారు 15కి.మీ తిరిగి వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుతం వాగు ప్రవాహం నిలిచిపోవడంతో వంతెన వద్దగల చెక్ డ్యాం పైనుంచి ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. అదుపుతప్పితే వాగులో పడిపోయే ప్రమాదం ఉంది. వంతెన నిర్మాణం వానకాలంలోపే పూర్తి చేయాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాంట్రాక్టర్‌ను గతంలోనే ఆదేశించినా ఇప్పటికీ పూర్తికాలేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..



నా వ్యవసాయ భూములు అన్నీ వాగు అవతలనే ఉన్నా యి. వంతెన నిర్మాణం పూర్తికాకపోవడం, తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోవడంతో పొలాల వద్దకు వెళ్లాలంటే 15 కి.మీ చుట్టూ తిరిగి వెళ్లాల్సివస్తోంది. ప్రస్తుతం వాగు పారకం నిలిచిపోవడంతో చెక్‌డ్యాం పైనుంచి పొలాల వద్దకు వెళుతున్నాం. – నర్సారెడ్డి, రైతు, గడ్కోల్

నత్తనడకన పనులు..



కప్పలవాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగాయి. వానకాలం లోపే పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించిన పనులు పూర్తి కాలేదు. మాకు పొలాల వద్దకు వెళ్లడానికి చాలా ఇబ్బంది అవుతుంది. వాగు పారితే చెక్‌డ్యాం పైనుంచి వెళ్లడం కూడా కుదరదు. – భూపాల్‌రెడ్డి, రైతు, గడ్కోల్

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌రూరల్: నగరంలోని ద్వారకనగర్ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆదివారం ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) జిల్లా 7వ మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా ఆకుల అరుణ (నిజామాబాద్), ఉపాధ్యక్షురాలుగా లక్ష్మి(బాల్కొండ), అగ్గు సునీత(మోపల్), జిల్లా ప్రధాన కార్యదర్శి భారతి(మెంట్రాజ్ పల్లి), సహాయ కార్యదర్శులు పుష్పాలత(బోధన్), లాస్య(ఆర్మూర్) కోశాధికారి సంజన(నిజామాబాద్), జిల్లా కార్యవర్గ సభ్యులుగా విజయలక్ష్మి(బోధన్), చిట్టెక్క(ఆర్మూర్), పద్మ(ధర్పల్లి), లక్ష్మి(తాడెం), దేశెట్టి రాధ (బొర్గం(పి), నీలం లక్ష్మి(నిజామాబాద్), మహ్మద (ఆర్మూర్), లక్ష్మి (రాంపూర్), స్వప్న (నిజామాబాద్) ఎన్నికయ్యారని రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ తెలిపారు. జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని తీర్మానించారు.

రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్..



నిజామాబాద్ నాగారం: హైదరాబాద్‌లో ఆదివారం రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, ఎన్నికలు నిర్వహించారు. అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు గంగామోహన్ చక్రు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు



ఆర్మూర్‌లో రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్ల పక్కన, మూలమలుపుల వద్ద విద్యుత్‌శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. కానీ రక్షణగా కంచె ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ప్రమాదం పొంచి ఉందని పలువురు పేర్కొంటున్నారు. పట్టణంలోని జీవన్‌మార్గ్‌లో రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్న కంచెను కొన్నిరోజుల క్రితం కారు ఢీకొనడంతో ధ్వంసమైంది. ఇప్పటికీ అధికారులు నూతన కంచె ఏర్పాటు చేయలేదు.

మామిడిపల్లిలోని ఆదర్శనగర్‌లో వీధి నెంబర్ 5లో మూలమలుపు వద్ద ట్రాన్స్‌ఫార్మర్ కంచె లేకుండా ఉన్నాయి. ఈ దారుల గుండా నిత్యం వాహనాల రాకపోలు సాగుతుంటాయి. ప్రమాదాలు జరుగక ముందే అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్‌లో ఇటీవల రైతు కుంట రాజేష్ ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్ పరామర్శించారు. రాజేష్ మృతికి కారణమైన వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. 10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. నాయకులు భూమన్న, ఎర్రన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

బోధన్: కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం ఆదివారం బోధన్‌లో సీఐటీయూ నాయకులు విరాళాలు సేకరించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. వయనాడ్ వరద బాధితుల సంఘీభావ నిధి కోసం చేపట్టిన విరాళాల సేకరణకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు శివలింగం, రాములు, పోశవ్వ, అంజని, రేఖ, నాగమణి, శేషాబాయి, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

విరగకాసిన 'మామిడి'



బాల్కొండ: ముప్కాల్‌మండలం మండలం రెంజర్లకు చెందిన రైతు కోమటిశెట్టి ప్రశాంత్ పంటభూమిలో మామిడి చెట్టుకు మామిడి కాత కాసింది. సాధారణంగా మామిడి కాయ లు వేసవిలో అధికంగా కాస్తాయి. కానీ ఈ చెట్టు మాత్రం వర్షాకాలంలో కాసింది. ఇలా కాయడం ఇది రెండోసారని రైతు తెలిపాడు. రోడ్డు వెంబడి వెళ్లే వారు మామిడి చెట్టు కాతను ఆశ్చర్యంగా తిలకిస్తున్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,300	వెండి (కిలో)	85,000
22 క్యారెట్స్	66,692		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	25	50	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	45	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	35	50
బీర్నీసుకాయ	60	90	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	75
వంకాయ	50	70	బీట్‌రూట్	35	60
పాలకూర	60	80	కరివేపాకు	50	70
మెంతికూర	60	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	80	110	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కమిటీ కుర్రోళ్ళు (తెలుగు) - 10.50, 4.35, 7.40, 10.40 తుఫాన్(తెలుగు)- 1.50
స్క్రీన్-2	మురారి (తెలుగు) - 10.15 భవనమ్ (తెలుగు) - 1.35 కల్కి-2898 2డీ (తెలుగు) - 4.20 తుఫాన్ (తెలుగు) - 7.40 రాయన్ (తెలుగు) - 10.30
స్క్రీన్-3	మురారి-12.15, 3.40, 7.10, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.00,7.30 శివంభజే(తెలుగు)-1.00 కల్కి-2898 2డీ(తెలుగు)-3.45 మురారి(తెలుగు)-10.45
స్క్రీన్-2	కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)- 1.00, 7.25,10.40 రాయన్(తెలుగు)- 4.15
స్క్రీన్-3	కేసు నెం.15(తెలుగు)- 11.30 పాగల్ వీఎస్ కాదల్(తెలుగు)-1.55 సింబ(తెలుగు)- 4.25 భవనమ్(తెలుగు)-7.10,10.10
స్క్రీన్ -4	కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)=11.40 సంఘర్షణ(తెలుగు)-2.55 ల్యాండ్ మాఫియా(తెలుగు)-5.20 తుఫాన్(తెలుగు)- 10.40
దేవి	కమిటీ కుర్రోళ్ళు (తెలుగు)- 11.15 2.15 -రాయన్ (తెలుగు)-6.15 9.15
నటరాజ్	భవనమ్- 11.00,2.00, 9.00 మురారి(తెలుగు)-6.00
విజయ్	మురారి(తెలుగు)-9.15 కల్కి-2898 2డీ -2.00,6.00,9.00

రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి



ఎడపల్లి(బోధన్): ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ కోరారు. ఎడపల్లిలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరణితో వేలాదిమంది రైతుల సమస్యలు పరిష్కారం కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ధరణి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇటీవల జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుంట రాజేష్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేయలన్నారు. నాయకులు మల్లేష్, సుదర్శన్, రవి, షేక్ నసీర్, చిన్న పోశెట్టి, హనుమాండ్లు పాల్గొన్నారు.